## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ లో ఘనంగా గీతా జయంతి వేడుకలు



**శెనార్తి మీడియా, కరీంనగర్:** కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గీతా జయంతి సందర్భంగా పాఠశాలలోని చిన్నారులందరూ 12 వ అధ్యాయం, భక్తి యోగం అష్టాదశ శ్లోకీ గీత పఠనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బల్మూరి కరుణాకర్ రావు, నర్సింగరావు, శ్రీనివాస్ రావు, CA మహేష్, శ్రీకృష్ణ భగవానుడి గొప్పతనాన్ని తెలియజేస్తూ ఇంటింటికి భగవద్గీతలో భాగంగా డాక్టర్ నాళ్ల సత్య విద్యసాగర్ భగవద్గీత పుస్తకాలను విద్యార్థులకు, ఆచార్యులకు ఇతర ఉద్యోగులకు కూడా అందించారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందున ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులా దేవి, తదితరులు అభినందనలు తెలియ చేసారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## మంత్రపురిలో గీతా జయంతి ఉత్సవం



**శెనార్తి మీడియా,మంథని :** గీతా జయంతి సందర్భంగా మంత్రపురిలో భగవద్గీత ఉత్సవం ఘనంగా జరిగింది. విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు తన స్వగృహంలో హిందూ బంధువుల సమక్షంలో భగవద్గీత పారాయణం నిర్వహించారు. ప్రతి ఇంటికి గీతా సందేశం చేరాలన్న సంకల్పంతో భగవద్గీత పుస్తకాలను పలువురికి అందజేశారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, ప్రకండ ఉపాధ్యక్షులు రావుల సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, సత్సంగ ప్రముక్ రాజమౌళి గౌడ్, మట్ మందిర్ ప్రముక్ కొమురవెల్లి హరీష్ గుప్తా, ప్రచార ప్రముక్ తూర్పాటి రాము, మాతృ శక్తి అధ్యక్షులు రావికంటి రేణుక, సభ్యులు గుండా శ్రీనివాస్, బొడ్డు వెంకటేష్, బెజ్జంకి డిసెంబర్, బండారి ప్రసాద్, వడ్లకొండ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో
## గీతా జయంతి వేడుకలు



**శెనార్తి మీడియా, కరీంనగర్ :**

నగరంలోని పారమిత విద్యాసంస్థలలో గీతాజయంతి పురస్కరించుకొని గీతాజయంతి వేడుకలు నయనానంద కరంగా, వీనుల విందుగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి ఇందులో భాగంగ భగవద్గీతలోని శ్లోకాలను విధ్యార్థులు ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, అదేవిధంగా భూలోకంలోకి భగవద్గీత ఆగమనం గురించి, మానవ సమాజం పై భగవద్గీత యొక్క ప్రభావం గురించి విధ్యార్థులు చక్కగా వివరించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నైతిక విలువలు పతనమౌతున్న నేటి సమాజంలో భగవద్గీత యొక్క సారాన్ని, అందులోని నైతిక విలువలను చెప్పిన విధ్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భరత ఖండం పై జన్మించినందుకు మనమదరం ధన్యులము ఇట్టి జన్మ సార్ధకత చేసుకునేలా మహిమాన్వితమైన ఈ పవిత్ర గ్రంధాన్ని మన అందరి ఇళ్ళలో ఉండేలా మనమే ఒక నియమం ఏర్పరచుకొని రోజుకో పద్యం చొప్పున పఠించి అందులోని జ్ఞానాన్ని సంపాదించి, పది మందికి నైతిక విలువలను వివరిస్తూ ముందుకు సాగిపోవాలని విధ్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. పోషకులకు శ్రేయోభిలాషులకు గీతాజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, ప్రాచీ, వినోద రావు, వి.యు. యం ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత, గోపి క్రిష్ణ , శ్రీకర్, శర్మిష్ఠ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'గాయత్రి'లో భగవద్గీత దినోత్సవం






**శెనార్తి మీడియా, పెద్దపల్లి టౌన్ :** ఈరోజు గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో భగవద్గీత దినోత్సవంను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ దేవి ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం భక్తి, ధర్మం జ్ఞానం, విలువలతో నిండిపోయింది. ఈ సందర్భంగా విద్యార్థులు భగవద్గీత 6వ అధ్యాయాన్ని పూర్తిగా చదివి, శ్లోకాలను శుద్ధోచ్చరణతో పారాయణం చేశారు. శ్లోకాల భావం పిల్లలలో ధర్మబోధ, నియమం, ధైర్యం, నైతిక విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశనం చేసింది. తెలుగు మేడం సృజన భగవద్గీతలోని ముఖ్య సారాంశాన్ని పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన సనాతన ధర్మం, మనిషి జీవితంలో కష్టాలను ఎలా ఎదుర్కోవాలి, ఎలా గుణాలను అలవర్చుకోవాలి, ఎలా ధర్మపథంలో నిలబడాలి అనే సందేశాలను సమగ్రంగా వివరించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక నిజ జీవితంలో జరిగిన ఒక ప్రేరణాత్మక కథ ద్వారా సనాతన ధర్మం అర్థం, దాని విలువ, మరియు పిల్లలు పాటించాల్సిన సత్యం, దయ, క్రమశిక్షణ, వినయం వంటి గుణాలను వివరించారు. పిల్లల్లో శ్లోకాలు నేర్చుకునే ఉత్సాహాన్ని అభినందిస్తూ, శ్లోకాలు నేర్చుకునే పిల్లలు... విలువలను ఆచరిస్తూ వెలుగులు నింపే పౌరులవుతారు."అనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని పర్వదినాన్ని విజయవంతంగా మార్చారు. భగవద్గీత బోధనలు విద్యార్థుల ఆత్మవిశ్వాసం, నైతికత, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడతాయని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేసింది.

# మంత్రి కోమటిరెడ్డిని బర్తరఫ్ చేయాలి

**అఖిల భారత యాదవ మహాసభ సంఘం డిమాండ్**



**సహస్ర గళం, పెద్దపల్లి, డిసెంబర్ 01:** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని అఖిల భారత యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యాదవ భవన్లో యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం లో యాదవ కుటుంబంకు చెందిన మామిడి లక్ష్మి , మామిడి గిరి యాదవులపై మంత్రి అనుచరుడు ఉట్కూరి సందీప్ ప్రవర్తించిన అనాగరిక ఘటనను ముక్తకంఠంతో ఖండి స్తున్నామన్నారు. నిందితులపై కఠినమైన చర్యలు తీసుకో వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించ కుంటే యాదవుల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి, వారికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇట్టి సంఘటన లను ప్రోత్సహిస్తున్న ఆ జిల్లా మంత్రి కోమిటిరెడ్డి వెంకట రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభు త్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరా వృతం అయితే ఏ సంఘటనలకు పాల్పడతారో ఆ సంఘట నలతోటే వారికి ప్రతి చర్యగా బుద్ధి చెప్తామని హెచ్చరిం చారు. ఈ అవమాన సంఘటనకు బాధ్యత వహించి ఆ అభ్యర్థిని ఏకగ్రీవంగా సర్పంచ్ గా ప్రకటిం చాలని కోరారు. రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా యాదవులు ఎదుగుతున్న క్రమాన్ని తట్టుకోలేక ఇలాంటి చిల్లర ఘటనలకు పాల్ప డుతున్నారని ఇకముందు ఏ సందర్భంలో అయినా ఎవ రైనా ఇలాంటి దాడులకు పాల్పడితే అదే దాడి తో వారికి బుద్ధి చెప్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య క్షుడు పోసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మ ణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గొర్రెల కాపరు ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మనవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు దారవేణి రాజు యాదవ్, గట్ట య్య యాదవ్, కేశవులు యాదవ్, సత్యం యాదవ్, పాల్గొన్నారు.

# సైన్స్ మానవ వికాసానికి దోహదపడాలి

**జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య**



**శెనార్తి మీడియా, కరీంనగర్ :** సైన్స్ వినాశన దిశగా కాకుండా మానవ వికాసానికి దోహదపడాలని జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య పేర్కొన్నారు. ఆల్ఫోర్స్ ఈ–టెక్నో స్కూల్‌లో మూడు రోజులపాటు జరిగిన బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో ఒక శాస్త్రవేత్త దాగి ఉంటాడని, శ్రమ–పట్టుదలతో పని చేస్తే సాధించలేనిది లేదని అన్నారు. ఆత్మనిర్బర్ భారత్ లక్ష్యాలతో ప్రతి విద్యార్థి ఒక ప్రాజెక్టుతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. వ్యవసాయ రంగంలో మార్పులకు సైన్స్–టెక్నాలజీ కీలకమని అభిప్రాయపడ్డారు. సూత్రాలు వల్లెవేయడం కాకుండా వాటి వెనుక ఉన్న తార్కికతను అర్థం చేసుకోవాలని సూచించారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఐఐటీలు, నీటులు మాత్రమే కాదు, దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలను లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఐఏఎస్సి బెంగళూరు, ఐసిఐఆర్, ఐసర్ వంటి సంస్థల్లో పరిశోధన చేస్తే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చని పేర్కొన్నారు. జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు 807 ఎగ్జిబిట్స్, 126 ఇన్స్పైర్ అవార్డ్స్–మనక్ ప్రాజెక్టులను ప్రదర్శించారని తెలిపారు. మూడు రోజులలో వరుసగా 1600, 2652, 5357 మంది విద్యార్థులు ప్రదర్శనను వీక్షించారని చెప్పారు. 13 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ ఎంపికలో నిలిచినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్ భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, ఎస్జిఎఫ్ సెక్రటరీ వేణుగోపాల్, కొత్తపల్లి ఎంఈఓ ఆనందం, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయికి ఎంపికైన ఇన్స్పైర్–మనక్ 13 మంది**

జె వైష్ణవి (టీజీఎంఎస్ చిగురుమామిడి), పీ సాయి గణేశ్ (జెడ్పీహెచ్ఎస్ బూరుగుపల్లి), ఎస్ శశివర్ధన్ (జెడ్పీహెచ్ఎస్ గట్టుబూత్కూర్), ఎ వికాస్ (పారమిత హెరిటేజ్ స్కూల్), ఎస్ అవిజ్ఞ (ఆల్ఫోర్స్ హైస్కూల్), ఎస్ సుశీల్ కుమార్ (భగవతి హై స్కూల్), సిహెచ్ సాత్విక్ రెడ్డి (ఏకశిల పాఠశాల), ఇ సహస్ర (కేజీబీవీ కరీంనగర్), ఎం హరినాథ్ రెడ్డి (పారమిత హై స్కూల్), బి మనోజ్ఞ (రావుస్ టెక్నో స్కూల్), వి అనూష్ రాజ్ (సెంట్ జార్జ్ పాఠశాల), ఎస్ వర్షిత (వింధ్యావళి హై స్కూల్), ఎం చరితేశ్ (జెడ్పీహెచ్ఎస్ మొలంగూర్)

**జిల్లాస్థాయి ప్రదర్శనలో ప్రథమ స్థానం**

- సుస్థిర వ్యవసాయం ❖జూనియర్: అబ్దుల్ రెహమాన్ సద్ (ఇక్రా జమి స్కూల్) సీనియర్: డి అమర్ నాథ్ (సాయి మానేర్ స్కూల్)
- వ్యర్థ పదార్థాల నిర్వహణ ❖ జూనియర్: ముజకీర్ (ఆల్ఫోర్స్ హైస్కూల్) సీనియర్: మిహా ముబారక్ (పారమిత హెరిటేజ్ స్కూల్)
- పునరుత్పాదక శక్తి ❖ జూనియర్: ఎ మదన్ జోస్ (ఆల్ఫోర్స్ హైస్కూల్) సీనియర్: నితీశ్ కుమార్ (ఆల్ఫోర్స్ హైస్కూల్)
- అభివృద్ధి చెందుతున్న సాంకేతికత ❖ జూనియర్: బి శ్రీధర్ (జెడ్పీహెచ్ఎస్ బూరుగుపల్లి) సీనియర్: జె శ్రీవన్శిక (ఏకశిల హైస్కూల్)
- రిక్రియేషనల్ గణిత నమూనాలు ❖ జూనియర్: బి స్నితిక్ (ఆల్ఫోర్స్ హైస్కూల్) సీనియర్: ఎస్ అర్చన (జెడ్పీహెచ్ఎస్ మల్కాపూర్)
- ఆరోగ్యము–పరిశుభ్రత ❖ జూనియర్: కె రుగ్వేద (పారమిత హైస్కూల్) సీనియర్: కె లక్ష్మి ప్రసన్న (టెట్రా హైడ్రాన్ పాఠశాల)
- నీటి సంరక్షణ–నిర్వహణ ❖ జూనియర్: హర్షిత్ (కేపీఎస్ హైస్కూల్) సీనియర్: వి హర్షిత్ (టీఎంఆర్ఏ కరీంనగర్)

**ఉపాధ్యాయుల విభాగం**

- ప్రవంతి (ఎంపీయూపీఎస్ చర్లబూత్కూర్)

మొదటి స్థానం

- సెమినార్ ప్లాస్టిక్ కాలుష్య నివారణ
- అనుశ్రీ (టీజీఎంఎస్ ముల్కనూర్)

మొదటి స్థానం